## ❖ Observation of “International Day for Elimination of Violence Against Women”

Marking the International Day for Elimination of Violence Against Women on 25.11.2023, the Women Empowerment Cell of college and Human Relations Club of Inclusive Centre jointly organized different activities. The convener of the WEC and Coordinator of the Inclusive Centre Dr. K. Swarupa Rani made a Poster reflecting the theme of Elimination of Violence against Girls and Women, shared it among staff and students and asked them to share via social media as much as they can to create awareness among the public on the very issue. About 3000 contacts of staff and students used this poster as their WhatsApp status and made this idea successful. After that oath taking session was conducted to all male staff and boy students in college and the oath is ***“I Take this pledge in the name of my mother I will always treat women with dignity and respect I will never physically or mentally abuse any women I will remain committed to the elimination of violence against women”.*** In the afternoon session, they screened a movie “BUTTABOMMA”, based on the story of women trafficking to girl students.




















# విశాలాంధ్ర

## గోదావరి జిల్లా

### ఏలూరు, పశ్చిమగోదావరి

## బాలికలు, మహిళలపై హింసలు అరికట్టాలి

– కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మల కుమారి



విశాలాంధ్ర – గణపవరం: ఈ సమాజంలో బాలికలు, మహిళలపై ఎక్కువగా హింసకు గురవుతున్నారని దీనికి ప్రత్యేక చట్టాలు ఉన్నాయని దీనిని అరికట్టడానికి మనమందరం కృషి చేయాలని శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళలపై హింస నిర్మూలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాలలో విద్యార్థులకు "బుట్ట బొమ్మ" అనే మహిళ అక్రమ రవాణా గురించి సినిమా ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ సాధికార విభాగం సభ్యులు డాక్టర్ కె స్వరూప రాణి, డాక్టర్ సిహెచ్ చైతన్య, అధ్యాపకులు ఎంవిఎం బి శ్రీనివాసరావు, కె.వి గణేష్ కుమార్, షేక్ అన్సారి, బి.రేవతి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రభ

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళలపై హింస నిర్మూలన దినోత్సవం



**గణపవరం నవంబర్ 25 ప్రభ న్యూస్:** సమాజంలో బాలికలు మరియు మహిళలపై హింస అవమానీయమని అది ఒక్కసారి జరిగిన క్షమాపణ కు అర్హత ఉండదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళలపై హింస నిర్మూలన దినోత్సవం సందర్భంగా కళాశాల మహిళా సాధికారిక విభాగం ఆధ్వర్యంలో మేల్ స్టాఫ్ మరియు బాయ్స్ విద్యార్థులతో బాలికలు మరియు మహిళలపై ఎటువంటి హింసకు పాల్పడమని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం బుట్ట బొమ్మ అనే మహిళ ల అక్రమ రవాణా ప్రధాన అంశంగా ఉన్న సినిమాను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక విభాగం సభ్యులు డాక్టర్ కే స్వరూప రాణి, డాక్టర్ సిహెచ్ చైతన్య, అధ్యాపకులు ఎంవి ఎన్ బి శ్రీనివాసరావు, కె.వి గణేష్ కుమార్, షేక్ అన్సారీ, బి రేవతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

West Godavari

## మహిళలపై హింసను అరికట్టాలి

**ప్రజాశక్తి – గణపవరం**

సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని గణపవరం డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలకుమారి అన్నారు. అంతర్జాతీయ మహిళా హింస నిర్మూలన దినోత్సవం సందర్భంగా శనివారం కాలేజీలో మహిళలపై హింసను వ్యతిరేకించాలని, దాడులను హింస ప్రవృత్తిని తిప్పి కొడతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నిర్మలకుమారి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింసను వ్యతిరేకిస్తూ ప్రజలకు అర్థమయ్యే రీతిలో పోస్టర్‌ను తయారుచేస్తామన్నారు. అనం తరం మహిళల అక్రమ రవాణా ఆధారంగా ఉన్న బుట్ట బొమ్మ అనే సినిమాను ప్రదర్శించారు.